నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం | మే14 , 2024 | www.navatelangana.com



ఓటు హక్కు వినియోగించుకున్న చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోగల పోలింగ్ బూత్ లో సోమవారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు ,సుశీల దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వినియోగించుకున్న జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణకేంద్రంలోని మీనా కళాశాల పోలింగ్‌కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఆయన సతీమణి, కుటుంబసభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..



- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కే ఓటర్లు మొగ్గు
- రెండో స్థానం కోసం పోటీపడుతున్న బీజేపీ, బీఆర్ఎస్
- ఓటింగ్ సరళి పై అంచనాలు వేసుకుంటున్న అభ్యర్థులు
- జూన్ 4న తేలనున్న భవితవ్యం



నల్లగొండలో 70.36, భువనగిరిలో 72.34శాతం పోలింగ్ నమోదు



ఓటువేసిన సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ భువనగిరి పార్లమెంటు నియోజవర్గాలలో స్వల్ప చెదురు ముదురు సంఘటనలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు సాగింది ఓటు వేసేందుకు ఓటర్లు ఉదయం ఏడు గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లో భారీగా నిలిచారు ఉదయం 11 గంటల వరకు వాతావరణం చల్లగా ఉండడంతో ఓటరు ఓటును వినియోగించుకున్నందుకు పోలింగ్ కేంద్రాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆ తర్వాత ఎండ ఎక్కువగా కావడంతో పోలింగ్ కేంద్రాలలో మందకోడిగా పోలింగ్ నమోదయింది తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు పోలింగ్ ఓటు వేసేందుకు పెద్ద ఎత్తున ఓటరు తరలివచ్చి వినియోగించుకున్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు నల్గొండ సూర్యాపేట యాదాద్రి భువనగిరి జిల్లాల ఎస్పీలు, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ కొరత కారణంగా పోలీస్ సిబ్బంది ఓటర్లు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ ముగిసిన నాటికి నల్గొండ పార్లమెంటు పరిధిలో70.36శాతం భువనగిరి పార్లమెంటులో పోలింగ్72.34 శాతం నమోదైంది.

నల్లగొండ జిల్లా చందంపేట మండలం రేగులగడ్డ గ్రామపంచాయతీలోని 2019 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం లు ఓటు ధ్రువీకరణలో ఆలస్యం కావడంతో ఓటు వేసేందుకు గంటల కొద్దీ నిలబడవలసి వచ్చింది. ఉదయం 12 గంటలకు మరో ఈవీఎం ను అక్కడ ఏర్పాటు చేశారు. 1200కు పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులుగా నిలిచారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో పార్లమెంటు ఎన్నికలు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది .మండలంలోని చందుపట్ల గ్రామంలో కొత్త నరేష్ వ్యక్తి ఓటు వేసి తిరిగి వెళుతుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఘర్షణపడి అతనిపై దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా నకిరేకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ బూత్ వద్ద ఓ వ్యక్తి తన భార్య ఓటు డిలీట్ అయిందని ఆందోళన చేశారు. పాఠశాల గేటుకు తాళం వేసేందుకు సదరు వ్యక్తి ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులతో స్వల్ప ఘర్షణకు ఆ వ్యక్తి దిగడం వల్ల సీఐ మురారికి స్వల్ప గాయాలయ్యాయి. అతనిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని 32వ పోలింగ్ కేంద్రంలో 40 నిమిషాలు ఈవీఎంలు మొరాయించాయి. మండలంలోని వెల్లంకి గ్రామంలో 9వ పోలింగ్ బూత్ ఈవీఎంలో సాంకేతిక లోపం తలెత్తడంతో గంటల తరబడి ఓటర్లు బారులు తీరారు. అలాగే మండలంలోని ఎన్నారం గ్రామంలో 54, 55 పోలింగ్ బూత్‌లలో అరగంట పాటు ఈవీఎంలు మొరాయించాయి. సూర్యాపేట జిల్లా కోదాడమండలంలోని మంగల్‌తండా గ్రామంలో ఈవీఎం మొరాయించింది.

డిండి మండలం దేవత్ పల్లి తండాకు చెందిన ఇస్లావత్ ధని అనే అంధురాలును ఓటు వేయడానికి తీసుకువెళ్లగా బూత్ లో ఉన్న గోపాల్ అనే ఏజెంట్ అభ్యంతరం చెప్పడంతో రామావత్ వెంకట్ గోపాల్ మధ్య గొడవ జరిగింది. ఈ గొడవ పెరగడంతో పోలీసులు ప్రజలను చదరగొడుతుండగా రామావత్ మారి పరిగెడుతూ కింద పడిపోవడంతో చేయి విరిగింది.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నల్గొండ భువనగిరి పార్లమెంటు పరిధిలో పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్గొండలో ఆర్ అండ్ బి సినిమా టోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోదాడ లో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగార్జునసాగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునింపంపుల గ్రామంలో సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్, చిట్యాలలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఉరుమడ్లలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఓటుహక్కును వినియోగించుకున్నారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, హుజూర్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ,నల్గొండలో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా సూర్యాపేటలో మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, దామోదర్ రెడ్డి మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కరరావు, దేవరకొండలో ఎమ్మెల్యే బాలు నాయక్ ,మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ ,తుంగతుర్తి లో మందుల సామెల్, నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, నల్గొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, భువనగిరిలో ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్ రెడ్డి, ఆలేరులో మాజీ ఎమ్మెల్యే బుడద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు వేసిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ

ఈదురు గాలుల బీభత్సం

- లేచి పోయిన ఇండ్ల పైకప్పులు
- నేలకొరిగన కరెంట్ స్థంభాలు,చెట్లు



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఈదురు గాలుల బీభత్సం జన జీవనాన్ని అతలాకుతలం చేసింది. వేగంతో వీస్తున్న ఈదురు గాలులకు పలుచోట్ల కరెంట్ స్తంభాలు, పెద్ద పెద్ద వృక్షాలు నేలకూలాయి. ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. ఆదివారం సాయంత్రం వర్షంతో కూడుకున్న ఈదురుగాలులు వీయడంతో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జిల్లా ఉషా, అనుముల రవి ఇంటి పై కప్పు రేకులు లేచిపోయాయి. దీతో జిల్లా ఉష ఇంట్లో ఉన్న సమాను తడిసి ముద్దకాగా, అనుముల రవి రెండు రూముల రేకులతో పాటు వాటర్ ట్యాంక్ ,కూలర్ పూర్తిగా దెబ్బతిన్నాయి.తూర్పు బజారులో కరెంటు స్థంభం తోపాటు, పొలాల్లో పలుచోట్ల కరెంటు స్థంభాలు నేలకొరిగాయి..

ప్రభుత్వం ఆదుకోవాలి : జిల్లా ఉష (38)

నాభర్త చనిపోవడంతో నేను కూలి చేసుకుంటూ నా ఇద్దరి పిల్లలను సాకుతూ మూడు నెలల క్రితంరు .70వేల అప్పు చేసి రెండు గదులకు రేకులు వేసుకొని జీవనం సాగిస్తున్నాను. వర్షంతో కూడిన ఈదురుగాలి రావడంతో రెండు రూముల పై రేకులు లేచిపోయి. ఇంట్లో ఉన్న సమానంత తడిసి ముద్దయిందని కన్నీరు పెట్టుకుంది. ప్రభుత్వం వెంటనే తన పరిస్థితి పై స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కోరింది.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల ఈవీఎంలను భద్రపరిచే అనిశెట్టి దూప్పలపల్లి గోదాంలో ఈవీఎంల రిసెప్షన్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. సోమవారం ఆమె అనిశెట్టి దుప్పలపల్లిలోని పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల ఆవరణ మొత్తం పూర్తిస్థాయిలో లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోలీస్ సెక్యూరిటీ కి అవసరమైన వసతి షామియానాలు ఏర్పాటు చేయాలని, వర్షం వచ్చిన ఇబ్బంది కాకుండా అవసరమైనన్ని టార్పాలిన్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈవీఎంలను స్వీకరించే సందర్భంలో సిబ్బందికి, సెక్టోరల్ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి భద్రపరిచే ఈవీఎంల స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఎన్నికల పరిశీలకులు వసతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మోతిలాల్, నల్లగొండ తహసీల్దార్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న తదితరులు ఉన్నారు.



ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి నల్గొండ జిల్లా కేంద్రంలోని 69 వ పోలింగ్ కేంద్రంలో క్యూలైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



తన ఓటు తానే వేసుకోలేకపోయిన కంచర్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నల్గొండ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి సోమవారం తన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఊరుమడ్ల గ్రామం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని గ్రామమైనందున భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కు ఓటు వేశారు. దీంతో కృష్ణారెడ్డి తన ఓటు తనకు వేసుకోకుండా అయ్యింది .నలగొండ పార్లమెంటు నియోజకవర్గంలో విజయం తనదేనని ధీమా వ్యక్తంచేశారు. ఆయన వెంట ఊరుమడ్ల గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

దేవత్‌పల్లి తండాలో స్వల్ప ఘర్షణ

- చదరగొట్టిన పోలీసులు
- తోపులాటలో మహిళకు గాయాలు

నవతెలంగాణ-డిండి



డిండి మండలం దేవత్‌పల్లి తండాలో సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రభుత్వం వివరాల ప్రకారం ..దేవత్ పల్లి తండాకు చెందిన ఇస్లావత్ ధని అనే అంధురాలును ఓటు వేయడానికి తీసుకువెళ్లగా బూత్ లో ఉన్న గోపాల్ అనే ఏజెంట్ అభ్యంతరం చెప్పాడు. దీంతో రామావత్ వెంకట్ గోపాల్ మధ్య గొడవ జరిగింది. ఈ గొడవ పెరగడంతో పోలీసులు ప్రజలను చదరగొడుతుండగా రామావత్ మారి పరుగెడుతుండగా కింద పడిపోయింది. దీంతో ఆమెకు చేయి విరిగింది. బాధితురాలని చికిత్స నిమిత్తం డిండి తీసుకెళ్లినట్టు వారు తెలిపారు.



ప్రశాంత వాతావరణంలో కొనసాగిన ఎన్నికలు

- చెన్నకేశవ మెమోరియల్ స్కూల్ పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి చిన్న అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్ని ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలోని చెన్నకేశవ మెమోరియల్ స్కూల్ లో ఎన్నికల నిర్వహణ పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచే అని శెట్టి దూప్పలపల్లి గోదాంలో ఈవీఎంల రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన భద్రతా చర్యల పైన సంబంధిత అధికారులతో చర్చించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

నకిరేకల్ నియోజకవర్గంలో 77.08 శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ- నకిరేకల్

భువనగిరి పార్లమెంటు పరిధిలోని నకిరేకల్ నియోజకవర్గంలో 77.08% పోలింగ్ నమోదయింది. నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 253, 785 మంది ఓటర్లు ఉండగా 98,810 మంది పురుషులు, 96, 808 మంది మహిళలు, ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1,95, 620 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 77.08% పోలింగ్ నమోదైనట్లు ఏఆర్ఓ పి. పూర్ణచంద్ర తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



పట్టణంలో ఏర్పాటు చేసిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక జెడ్పిహెచ్ఎస్ స్కూల్ , మార్కెట్ యాడ్‌లో పోలింగ్ సెంటర్ల వద్దకు చేరుకొని పోలింగ్ సరళిని పరిశీలించారు. పట్టణంలో, గ్రామాల్లో పోలింగ్ శాతం ఏ విధంగా ఉందని కాంగ్రెస్ కార్యకర్తలను ,నాయకులను అడిగి తెలుసుకున్నారు. మునుగోడు నియోజకవర్గంలో మంచి మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, భూతరాజు వేణు, కోడి గిరిబాబు, భీమనపల్లిశేఖర్, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బరిలో 52 మంది అభ్యర్థులు

- నామినేషన్లను ఉపసంహరించుకున్న 11 మంది అభ్యర్థులు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

వరంగల్,ఖమ్మం,నల్గొండ శాసనమండలి నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది.



సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్గొండ కలెక్టరేట్ లో అభ్యర్థులు వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసనమండలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ఉపసంహరణ పత్రాలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి కి అందజేశారు.

అభ్యర్థుల వివరాలు...

ఒకరు బండారు నాగరాజు యువతరం పార్టీ అభ్యర్థి కాగా మిగతా వారంతా స్వతంత్ర అభ్యర్థులు కేదారి మేకల, చీదల్ల వెంకట సాంబశివరావు, పోతుల ప్రార్ధన, పోతుల యాదగిరి దైద సోమ సుందరం, సోమగాని నరేందర్, గంగిరెడ్డి కోటిరెడ్డి, రేకల సైదులు, జన్ను భరత్, రత్నం ప్రవీణ్ లు ఉన్నారు.

కంచర్ల గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణుల సమిష్టి కృషి అనిర్వచనీయం

మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి గెలుపు కోసం మిర్యాలగూడ బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన కృషి అనిర్వచనీయం మని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. కంచర్ల కృష్ణా రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి ప్రచారం ముగిసే తేదీ నాటికి బీఆర్ఎస్ శ్రేణులు మిర్యాలగూడ నియోజకవర్గంలోని గడపగడపకు వెళ్లి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించాయని అన్నారు. నమూనా బ్యాలెట్ పేపర్ ను కార్యకర్తలు ప్రదర్శించి అవగాహన కల్పించారని తెలిపారు. బీఆర్ఎస్ క్యాడర్‌లో జోష్ నింపేందుకు గులాబీ దళపతి కేసీఆర్ శ్రీకారం చుట్టిన పోరుబాట కార్యక్రమం, రోడ్డు షో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచే ప్రారంభం కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మిర్యాలగూడ లో కేసీఆర్ చేపట్టిన రోడ్డు షో గులాబీ శ్రేణుల్లో నయా జోష్ నింపిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. మిర్యాలగూడ లో బీఆర్ఎస్ క్యాడర్ స్ట్రాంగ్ గా ఉన్నదని అన్నారు.ప్రతీ కార్యకర్తకు గులాబీ జెండా కొండంత అండగా నిలుస్తున్నదని అన్నారు.

ఓటుహక్కు వినియోగించుకునే మాజీ ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ సతీమణి గాదరి కమలతో కలిసి తిరుమలగిరి పట్టణంలోని బూత్ నెం.308 ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును సకాలంలో



వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, అడ్డబొట్టుచారి, సంకేపల్లి నరోత్తమ్‌రెడ్డి, మొడేపు వీరయ్య, పి.నాగరాజు, జోష్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పు ఇప్పుడు మారనుంది

- మెజారిటీ సీట్లు మావే
- సూర్యాపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు ఇప్పుడు మారనుందని, ఐదు నెలల్లో ప్రజల ఆలోచనల్లో పెనుమార్పులు వచ్చాయని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం స్థానిక శ్రీ చైతన్య స్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ లేనిలోటు స్పష్టంగా కనపడుతుందని, ప్రజలే చెబుతున్నారని తెలిపారు.ప్రజా స్పందన చూస్తుంటే మెజారిటీ సీట్లు మావే అనే నమ్మకం కలుగుతుందన్నారు. కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో ఊహిస్తున్న మార్పు వస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకున్న మల్లు కుటుంబం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో భాగంగా పట్టణంలోని 11 వార్డులో తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం కుటుంబ సభ్యులు ఓటుహక్కును వినియోగించుకున్నారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, కుమారులు, కోడళ్లు డాక్టర్ మల్లు అరుణ్, డాక్టర్ మల్లు మనీష, ఇంజనీర్ మల్లు ఆధిత్య, డాక్టర్ మల్లు రోహిణిలు స్థానిక 11 వార్డు బూత్ నెంబర్ 67లోని మల్లు వెంకటనర్సింహారెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాల రాయిగూడెంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. విశాలమైన భారతదేశంలో ఓటు ఎంతో విలువైనదన్నారు మంచి వ్యక్తులకు ఓట్లు వేసి ఎన్నుకోవడం ద్వారా మంచి పరిపాలన ప్రజలకు అందుతుందన్నారు. ప్రజలు డబ్బుకు, మద్యానికి ఆశపడకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు ద్వారా మన భవిష్యత్ మారుతుందన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్యం విరజిల్లుతుందన్నారు.అప్పుడే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో ఓటింగ్ 74 శాతం నమోదు

- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ, ఊపిరి పీల్చుకున్న అధికారులు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలో 74శాతం ఓటింగ్ నమోదైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్.లత తెలిపారు. నియోజకవర్గంలోని మండలాల్లో అన్ని గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రశాంతంగా ఓటింగ్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గ



పరిధిలోని గ్రామాల్లో అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు వాటిని తొలగించి వేరే ఈవీఎంలు ఏర్పాటు చేయడంతో అరగంట వరకు పోలింగ్ ఆలస్యమైంది. మొత్తానికి నియోజకవర్గంలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని తెలిపారు. తుంగతుర్తి మండలంలో73.25శాతం,నూతనకల్లు మండలంలో 73.39శాతం, మద్దిరాల మండలంలో 72శాతం మొత్తం ఓటర్లు25078 ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నవారు18056, నాగారం మండలంలో 71.89శాతం, జాజిరెడ్డిగూడెం మండలంలో77.64శాతం, తిరుమలగిరి మండలంలో75.69శాతం, అడ్డగూడూరు మండలంలో 74.07శాతం,మోత్కూరు మండలంలో 75.12శాతం, శాలిగౌరారం మండలంలో 73.20శాతం నమోదైనట్లు చెప్పారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ తో పాటు మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా జరిగినట్లు తెలిపారు.ఈ మేరకు తాను నియోజకవర్గంలోని పలు పోలింగ్‌కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఓటింగ్ సరళిని సమీక్షించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటేసిన మార్కెట్ కమిటీ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గపరిధిలోని తుంగతుర్తి వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి సోమవారం మండలకేంద్రంలో ఓటువేసి తమ ఓటుహక్కును వినియోగిం చుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలకు సేవ చేసే తనకు నచ్చిన నాయకున్ని ప్రజాప్రతినిధిగా ఎన్నుకునే అవకాశం ఉందన్నారు.ప్రతి ఓటరు బాధ్యతగా ఓటు వేయాలని కోరారు.

దేశ భవిష్యత్ ఓటరు చేతిలోనే...

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశ భవిష్యత్ ఓటరు చేతిలోనే ఉందని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం నల్లగొండ



పార్లమెంట్ఎన్నికల సందర్భంగా కోదాడ పట్టణంలోని నయా నగర్‌లోని 192 పోలింగ్‌బూత్‌లో మంత్రితో పాటు ఆయన సతీమణి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు ఓటింగ్‌శాతం తక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఇళ్ల నుండి బయటకు వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. లక్ష్మీనారాయణరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేఎల్ఎన్.ప్రసాద్,ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా కాంగ్రెస్ వైపే...

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

తెలంగాణ రాష్ట్రంలో ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఆకర్షితులైన ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్‌వైపే ఉన్నారని, భారీ మెజార్టీతో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలవబోతున్నాడని కాంగ్రెస్ సూర్యాపేట మండల అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి అన్నారు.లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట మండలపరిధిలోని కాసరాబాద గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకొని మాట్లాడారు.



గ్రామంలో ప్రజలకు ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పోలగాని సైదులు గౌడ్, సంకరమద్దివెంకటరెడ్డి, కొల్లు సైదులు, వెంకన్న, జానీ, గోవిందరాజు, కృష్ణ, నాగయ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని మున్సిపల్ చైర్‌పర్సన్ గెలి అర్చన రవి అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం మాట్లాడారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలన్నారు.ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థకు నిజమైన బలమన్నారు.గతంలో కంటే అత్యధిక ఓటింగ్ శాతం నమోదు కావాలన్నారు ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే నిజమైన పార్లమెంట్ వ్యవస్థ ఏర్పడుతుందన్నారు నియోజకవర్గపరిధిలో కుందూరు రఘువీరారెడ్డి గెలుపు ఖాయం,మెజారిటీ రానున్నదన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాయత్రి,భాస్కర్, సతీష్,నర్సింహారావు,ఎర్రంశెట్టి పిచ్చయ్య, ఊహా పాల్గొన్నారు.

జిల్లాలో 74.61 శాతం పోలింగ్

- ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు
- కోదాడలో మొరాయించిన ఈవీఎం
- తుంగతుర్తిలో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖ నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి 13- నల్లగొండ, 14- భువనగిరి పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ సెగ్మెంటపరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో జరుగుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కేంద్రాల వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయంలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ



తుంగతుర్తిలో..

ప్రారంభమైనదని తెలిపారు. పోలింగ్‌కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు.ఉదయం నుంచే ఓటర్ల చైతన్యం వెల్లివిరిసిందని అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారు.ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వేసుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తదుపరి స్థానిక పీడబ్ల్యూడీ ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని సంద ర్శించి ఓటింగ్ సరళి, ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు. అనంతరం అన్ని కేంద్రాల్లో సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరుగుతున్నందున ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే పోలింగ్‌కేంద్రాలకు విచ్చేసి అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకోవాలని పేర్కొ న్నారు. అంతకుముందు సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలిసి 13 నల్గొండ పార్లమెంట్ పరిధిలో



మద్దిరాలలో..

గల అసెంబ్లీ సెగ్మెంట్‌లలో గల పోలింగ్ కేంద్రాల్లో జరిగే పొలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలించారు. పోలింగ్ సరళి తెలిసే విదంగా చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.సూర్యాపేట లోని కృష్ణా నగర్ 66 పోలింగ్ కేంద్రంలో జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఆదనవు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. రామన్ కాన్సెప్ట్ హైస్కూల్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బీఎస్.లత ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ అప్పారావు,డీఆర్‌డీఓ పీడీ మధుసూదన్‌రాజు, డీపీఓ సురేష్ కుమార్,ఆర్‌డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి,ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు బూత్‌లకు ఒక్కటే వీల్‌చైర్

ఇబ్బందులు పడ్డ వృద్ధులు

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం పట్టణంలోని 41వ



కోదాడలో...

వార్డుకు చెందిన 80 ఏండ్ల ఎడ్డే నరసమ్మ ఓటేసేందుకు రాగా వీల్‌చైర్ లేకపోవడంతో ఇబ్బందులకు గురైంది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన 38 వ పోలింగ్ బూత్ (మోడల్‌ఉమెన్ పోలింగ్‌స్టేషన్) ఓటు వేయడానికి ఆమె వచ్చింది. కాగా ఇక్కడ నాలుగు పోలింగ్‌బూత్‌లకు కలిపి ఒకటే వీల్ చైర్‌ను అధికారులు ఏర్పాటు చేశారు.దీంతో ఓటేయడానికి వచ్చిన వృద్ధులు నానాఇబ్బందులు పడ్డారు. కాగా నర్సమ్మ ఒక వ్యక్తి సహాయంతో బైక్‌పై వచ్చి అర్ధగంటకు పైగా ఎండలో వేచి ఉండగా, ఓపిక నశించిన ఆమె తిరుగు ప్రయాణం అవుతుండగా అక్కడికి వెళ్లిన మీడియా వారు ఓటు వేశారా అని అడగడంతో వీల్‌చైర్ అందుబాటులో లేదని అందుకే తిరిగి వెళుతున్నామని సమాధానం చెప్పారు. వెంటనే అక్కడ ఉన్న సిబ్బందిని కొందరు నిలదీయడంతో అప్పటికప్పుడు వీల్‌చైర్ తీసుకొచ్చి ఆమెను ఓటు వేయడానికి తీసుకెళ్లారు. ఇలా కొన్ని బూతులలో ఏర్పాట్లు సక్రమంగా లేక పలువురు వృద్ధఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు.

జిల్లాలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ కంట్రోల్ సెల్ నుండి నియోజక



మోతెలో..

వర్గాల వారీగా పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని నియోజక వర్గాలలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రతి నియోజక వర్గంలో ప్రశాంతంగా ఓటింగ్ జరిగిందన్నారు. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో 191843 ఓట్లు పోల్ కాగా 76.30శాతం, కోదాడ లో 184261 ఓట్లు పోల్ కాగా 75.15 శాతం, సూర్యాపేట లో 178214 ఓట్లు పోల్ కాగా 73.00 శాతం అదేవిదంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని తుంగతుర్తి అసెంబ్లీ లో 191845 ఓట్లు పోల్ కాగా 74.00 శాతం నమోదైందని, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు గాను 7,46,163 మొత్తం పోలైన ఓట్లుగాను 74.61 శాతం నమోదైందని వివరించారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని గల పోలింగ్‌కేంద్రాల ఈవీఎంఎస్‌లను సంబంధిత ఏఆర్‌ఓలు, సెక్టార్ అధికారులు సమక్షంలో పటిష్టభద్రత నడుమ రూట్ల వాహనాల ద్వారా నల్గొండ, భువనగిరి లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్‌లలో ఈవీఎంలను భద్రపరుస్తామన్నారు.ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి ఈ సందర్భంగా కలెక్టర్ అభినందనలు తెలిపారు.



సూర్యాపేటలో..

మోతె: మండలంలో 29 గ్రామాల్లో నిర్వహించిన పార్లమెంటు ఎన్నికలు అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి.బీక్యాతండా గ్రామపంచాయతీ జరిగిన ఎన్నికల్లో 11:30 గంటలకు 50 శాతం పోలింగ్ నమోదైంది. రాఘవాపురం గ్రామంలో ఐదున్నర గంటలకు 84 శాతం చొప్పున పోలింగ్ నమోదైంది.ఎండాకాలం ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఓటర్లకు వైద్యాధికారులు మెడికల్ క్యాంపు నిర్వహించారు.మండల రిపోర్టు తెలవాల్సింది.



నేరేడుచర్లలో...

ఆత్మకూరుఎస్ : మండలంలోని గ్రామాల్లోని పాఠశాలల్లో బూత్‌లు ఏర్పాటుచేసి ఓటర్లకు తగిన సౌకర్యాల ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 51 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో పోలింగ్ ఆఫీసర్లు 51 మంది ఏపీవోలు 51, ఓపీఓ లు 102 , బీ ఎల్ఓ లు 51 మంది విధులు నిర్వర్తించారు. మండలంలో 6,14,15,16, నాలుగుసెక్టార్లలో పర్యవేక్షణ చేశారు .6వ సెక్టార్ కు ఇరిగేషన్ డీఈ నగేష్,14 సెక్టార్‌కు వ్యవసాయాధికారి దివ్య,15 సెక్టార్‌కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టికల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, 16వ సెక్టార్‌కు ఇరిగేషన్ ఏఈ రామారావు సెక్టార్ అధికారులుగా విధులు నిర్వహి ంచారు .గత ఉదయం ఏడు గంటలకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి మధ్యాహ్నం 3 గంటల వరకు దాదాపుగా ఓటుహక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు మండలంలో 60శాతం పైగా ఓటింగ్ నమోదైంది. మధ్యాహ్నం తర్వాత మందకొడిగా పోలింగ్ కొనసాగింది. సాయంత్రం ఐదు గంటలలో వరకు మండలంలో దాదాపుగా 70శాతం పైగా ఓటింగ్ నమోదైంది.

నేతల సందర్శన

మండలంలో ఓటింగ్ సరలిని పరిశీలించేందుకు బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, నెమ్మికల్, గట్టికల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనం తరం నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా టీపీసీసీ నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి మండలకేంద్రంతో పాటు నశీంపేట గ్రామంలో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీంచారు.

నూతనకల్‌లో 73.9శాతం పోలింగ్ నమోదు

నూతనకల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.మండలంలో మొత్తం మొత్తం 28582 మంది ఓటర్లు గాను 20976 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారని 73.9 శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో..

కోదాడలో 63.79శాతం పోలింగ్

మొరాయించిన ఈవీఎం

కోదాడరూరల్ :అసెంబ్లీ సెగ్మెంట్‌లో నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఐదున్నర గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభం కాగా అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించాయి. మండల పరిధిలోని మంగల్‌తండాలో ఈవీఎం మోరాయించింది. కాగా కోదాడ ఆర్డీఓ సూర్యానారాయణ స్పందించి బెల్ ఇంజనీర్ల ద్వారా, మాస్టర్ ట్రైనర్ల ద్వారా యంత్రాల్లో లోపాలను సవరించి పోలింగ్ సజావుగా సాగేందుకు తీవ్రంగా కృషి చేశారు. కోదాడ సెగ్మెంట్లో తొలి రెండు గంటల్లో మందకుడిగా కొనసాగిన పోలింగ్ ఆ తర్వాత ఊపు అందుకుంది. వాతావరణం మారి చల్లబడడంతో ఓట్లు వేసేందుకు జనం పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎలక్షన్ కమిషన్ ఓటర్ల ను చైతన్య పరిచేందుకు యువ మోడల్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో చైతన్యవంతులై ఓటింగ్ పోటెత్తారు.నియోజకవర్గ వ్యాప్తంగా మూడున్నర గంటల వరకు 63.79 శాతం పోలైనట్లు ఎన్నికల సహాయక రిటర్నింగ్ అధికారి ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. నియోజకవర్గంలోని 294 పోలింగ్ కేంద్రాల వద్ద డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షణలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బలగాలు గస్తీ నిర్వహించాయి.

మద్దిరాలలో 72.77 శాతం పోలింగ్

మద్దిరాల: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం ఓటర్లు 24,993 గాను 18,189 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో 72.77 శాతం పోలయ్యాయని ఎన్నికల ప్రత్యేక అధికారి నాగయ్య తెలిపారు.

నేరేడుచర్లలో 70.25 శాతం పోలింగ్

నేరేడుచర్ల : మండలంలోని అవాంఛనీయ సంఘటన జరగకుండా లోక్‌సభ ఎన్నికల్లో ప్రశాంతంగా ముగిశాయి. ఎండాకాలం కావడంతో మధ్యాహ్నం ఓటర్లు రారని, సాయంత్రం వేళ ఓటర్లు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలక్షన్ కమిషన్ అదనంగా గంట కేటాయించడంతో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలు కలిగింది. మండలంలోని 43 బూత్ లకు గాను మొత్తం 35818 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 12,211 మంది, పురుషుల కంటే అత్యధికంగా మహిళలు 12951 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని ఓటింగ్ శాతం 70.25శాతం నమోదైందని మండల ఎన్నికల అధికారి సైదులుగౌడ్ తెలిపారు.

చిలుకూరులో 78 శాతం పోలింగ్ నమోదు

చిలుకూరు: మండలంలోని 17 గ్రామాలలో కలిపి మండలవ్యాప్తంగా 78శాతం పోలింగ్ నమోదైందని తహసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు సోమవారం తెలిపారు.మండలంలోని 17 గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఈవీఎంలు మొరాయించకుండా ప్రశాంత వాతా వరణంలో పోలింగ్‌కొనసాగిందని, ప్రజలుస్వచ్ఛందంగా తమఓటుహక్కును వినియోగించుకున్నట్టు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖ నాయకులు

కాలు బొటనవేలుతో ఓటు హక్కును వినియోగించుకున్న వికలాంగుడు

తుంగతుర్తి : తుంగతుర్తి శాసనసభ్యులు మందులసామేలు తన ఓటుహక్కును స్వగ్రామమైన ధర్మారంలో సతీసమేతంగా వినియోగించుకున్నారు.తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ తన భార్య కమలతో కలిసి తిరుమలగిరి మండల కేంద్రంలోని ఫాతిమా స్కూల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఏపీసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు తన ఓటుహక్కును మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో వినియోగించుకున్నారు.బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్‌రావు తన కుటుంబసమేతంగా తన ఓటుహక్కును తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వినియోగించుకున్నారు.తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ తన ఓటు హక్కును మండలపరిధిలోని గానుగుబండ గ్రామంలో వినియోగించుకున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు తన ఓటుహక్కును మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో వినియోగించుకున్నారు.

ఎన్నికల వేళ ఓటేసేందుకు చాలామందికి బద్ధకం.కొందరైతే కార్యాలయాలకు సెలవిచ్చినా ఇంట్లోనే ఉండిపోతారు.కానీ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు మాత్రం వేయరు.అయితే,ఓ వ్యక్తి తనకు రెండు చేతులు లేకపోయినా తన బాధ్యతగా కాలితో ఓటు వేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో మట్టపల్లి అవిలయ్య అనే వ్యక్తి తనకు రెండు చేతులు లేకపోయినా కాలితో ఓటువేసి ఔరా అనిపించాడు.ఈ సందర్భంగా 'ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేయండి' అంటూ అవిలయ్య పిలుపునిచ్చాడు.శరీరంలో అన్ని అవయవాలు కరెక్టుగా ఉన్నా ఓటు వేసేందుకు బద్ధకించేవాళ్ల చెంపమీద కొట్టినట్టుగా రాజ్యాంగం తనకు కల్పించిన ఓటుహక్కును వినియోగించుకున్నాడు.చిత్తశుద్ధి ఉండాలేగానీ దేనికీ అవిటితనం అడ్డుకాదని అతడు నిరూపించాడు. తనకు 10 ఏండ్ల కింద జరిగిన విద్యుత్ ప్రమాదంలో రెండు చేతులు తెగిపోయాయని అవిలయ్య తెలిపాడు.అయినా పదేండ్లలో తాను ఏనాడూ ఓటు వేయకుండా ఉండలేదని చెప్పాడు.చేతులు లేకపోయినా కాలివేళ్లతో తాను ఓటు వేస్తానని తెలిపాడు.అవిలయ్య కాలితో ఓటేసే ఫొటో వైరల్ అవుతోంది.ఫొటో చూసిన నెటిజన్లు.. ఓటు వేసేందుకు బద్ధికించే వాళ్లు మట్టపల్లి అవిలయ్యను ఆదర్శంగా తీసుకోవాలని కామెంట్ చేస్తున్నారు.

చింతలపాలెంలో 79.23శాతం పోలింగ్

చింతలపాలెం: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.పోలింగ్ 79.23గా నమోదైంది.

మునగాలలో77.2 శాతం పోలింగ్

మునగాల: మండలంలో పార్లమెంట్ ఎన్నికల పక్రి య ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.సమస్యాత్మక గ్రామాల్లో కూడా ప్రత్యేక పోలీసు బలగాలను నియమించారు. మండలంలో 35876 ఓట్లకు గాను 27725 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.దీంతో మండలవ్యాప్తంగా 77.2 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు.

మఠంపల్లి: మండలంలోని గుండ్లపల్లిలో బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.



నూతనకల్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | మే 14, 2024 | www.navatelangana.com

ఆదర్శంగా నిలిచిన యువత

సుదూర ప్రాంతాల నుంచి సొంతగ్రామాలకు చేరిన యువత



నవతెలంగాణ-మోటకొండూర్

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని మోటకొండూర్ మండలానికి చెందిన సికిందర్ నగర్ యువకులు వృత్తి రీత్యా వివిధ రాష్ట్రాలలో స్థిరపడ్డారు. అయినప్పటికీ సోమవారం జరిగిన ఓటింగ్‌లో తమ ఓటు వినియోగించుకోవాలని ఆలోచనతో వేల రూపాయలు సొంత డబ్బు వెచ్చించి కూడా సొంత ఊరికి వచ్చారు. వారి విలువైన సమయాన్ని డబ్బును వెచ్చించి నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భవిష్యత్తు మన ఓటు మీదనే ఆధారపడి ఉంటుందని, కావున ఎక్కడున్నాకానీ ఓటు వెయ్యటానికి కచ్చితంగా హాజరుకావాలని తెలిపారు. యువకుల ఔదార్యానికి సర్వత్ర ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

సీబీఎస్ఈ ఫలితాల్లో జీనియస్ విజయకేతనం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



ఆదివారం ప్రకటించిన సీబీఎస్సీ పదవ తరగతి ఫలితాల్లో జీనియస్ పాఠశాల విజయభేరి మోగించిందని పాఠశాల కరస్పాండెంట్ డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను అభినందించామని తెలియజేశారు. 40 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 400 మార్కులతో 11 మంది విద్యార్థులు మంచి మార్కులతో తమ సత్తా చాటారని తెలిపారు. సిహెచ్ చిన్మయి 461/500 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీనియస్ పాఠశాల ప్రిన్సిపాల్ బి స్వర్ణలత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లవి నీచ రాజకీయాలు

- విచ్చలవిడిగా డబ్బులు, మద్యం పంపిణీ చేసినా పట్టించుకోని అధికారులు
- ఓటమి భయంతో డబ్బులు, మద్యం పంపిణీ
- ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎండీ జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

ఓటమి భయంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నీచ రాజకీయాలకు ఒడికట్టాయని, విచ్చలవిడిగా డబ్బు మద్యాన్ని పంపిణీ చేశాయని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ఆరోపించారు. సోమవారం మండలంలో ఎన్నికల సరళని పరిశీలించి అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను ప్రలోభాలకు గురిచేశాయని, చేయని గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతున్న పోలీసులు గాని, ఎన్నికల అధికారులు కానీ ఏ మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని, చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. ఓటమి భయంతో ఆ పార్టీల ఇద్దరు అభ్యర్థులు కేవలం డబ్బు రాజకీయాలను నమ్ముకున్నారని, ఎన్నికల నిబంధనలను



ఉల్లంఘించారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే ప్రజలలో వ్యతిరేకతను పెంచుకుందని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ప్రజలు ఆవేదనలో ఉన్నారన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా తాను సాదాసీదాగా ఎన్నికల ప్రచారం నిర్వహించానని, డబ్బు మద్యం పంపిణీ లాంటి అనైతిక పనులు చేయలేదని ఆయన అన్నారు. పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామంలో రైతులు మూసి నీటి ద్వారా పండించిన పంటలకు బీ గ్రేడ్ వేస్తున్నారని నిరసన వ్యక్తం చేశారని కొద్దిసేపు పోలింగ్లో పాల్గొనలేదని ఆయన అన్నారు. ప్రభుత్వాలు రైతుల ఆవేదనను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల సాంకేతిక లోపం తలెత్తడంతో ఈవీఎంలు మొరాయించాయని ఓటర్లు ఇబ్బంది పడ్డారని ఇది ఎన్నికల కమిషన్ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేసిన తాను గ్రామాలకు వెళుతున్న సందర్భంలో సాదరంగా స్వాగతం పలుకుతూ ప్రజలు, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మారథం పట్టారని, స్వాగతం పలికారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఆయన వెంట సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, నాయకులు గొరిగే సోములు, కందుల హనుమంతు, బాబండ్లపల్లి సత్యం, మునుకుంట్ల లెనిన్, రాసాల రమేష్, కుందూరు వెంకన్న, పిట్టల శ్రీనివాస గంజి అశోక్, వేముల మల్లేశం తదితరులున్నారు.

భువనగిరి పార్లమెంట్‌లో 80.24శాతం ఓటింగ్

- ప్రశాంతంగా ఎన్నికల తతంగం పూర్తి
- మంద కోడిగా ప్రారంభమై అంచనాలను దాటిన ఓటింగ్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఓటింగ్ మందకోడిగా కొనసాగింది. 10 గంటల వరకు నామమాత్రంగా ఓటింగ్ జరిగింది.11 గంటలతర్వాత ఒంటి గంట వరకు జోరుగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓటింగ్ శాతం తగ్గింది తిరిగి 3 నుంచి 6 గంటల వరకు అంచనాలకు మించి 80.24శాతం ఓటింగ్ జరిగింది. పురుషుల కంటే మహిళలే ఓటింగ్ వేయడానికి ఆసక్తి చూపించారు. రామన్నపేటలో ఈవీఎం మొరాయించడంతో నూతనంగా ఈవీఎం ఏర్పాటు చేశారు కొద్దిగా ఓటింగ్ ఆలస్యం జరిగింది. చాలామంది పోలింగ్ స్లీపులు తీసుకొచ్చారా తప్ప ఆధార్ కార్డ్స్ తీసుకరాకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లి తీసుకువచ్చారు. సమస్యాత్మ గ్రామాలలో భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతా పెద్దగా కోలాహాలం కనబడలేదు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏడు గంటలకు ముందే మాక్ పోలింగ్ నిర్వహించారు. ఏడు గంటలకు ప్రారంభమైన ఓటింగ్ 6 గంటల వరకు నిర్వహించారు. ఐదు నుండి 6 గంటల వరకు అంత పెద్దగా ఓటింగ్ నమోదు కాలేదు.

డబ్బుల కోసం నిలిచిన ఓటర్లు

భువనగిరి పార్లమెంటు పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటుకు రూ. 300 నుండి రూ. 600 వరకు ప్రధాన పార్టీలు రెండు పంపిణీ చేసినట్లు సమాచారం. దీనికోసం ఓటర్లు మధ్యాహ్నం వరకు వేచి చూశారు. ఆయా వార్డుల నాయకుల వద్దకు వెళ్లి డబ్బులు అడిగి తీసుకొని మరి ఓటు వేసినట్లు ఆరోపణలు వచ్చాయి. పోలింగ్ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ఆకర్షించడానికి పెద్ద ఎత్తున కార్యకర్తలను ఆయా పార్టీలు నియమించుకున్నాయి. వారికి ఉదయం టిఫిన్, చాయి మధ్యాహ్నం బిర్యాని, సాయంత్రం మందు పంపిణీ తో పాటు స్థాయిని బట్టి రూ.500 నుండి రూ. 5000 వరకు అందజేసినట్లు సమాచారం.

అంచనాలను తలకిందులు చేస్తూ భువనగిరి పార్లమెంటు పరిధిలో 80.24 శాతం ఓటింగ్ నమోదయింది. రాష్ట్ర ఎన్నికల అధికారి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారుల ప్రచారము ప్రకటనలతో ఓటింగ్ శాతం పెరిగింది.

ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం..

భువనగిరి పార్లమెంట్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల పర్వంలో గెలుపు పై ప్రధాన పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల పర్వంలో గెలుపు పై ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు ఆ పార్టీ శ్రేణులు గెలుపుపై దీమా వ్యక్తం చేస్తూ సాయంత్రం 6 గంటలకు పోలింగ్ అనంతరం ఆయా పార్టీలకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఏ పార్టీ గెలవబోతుందన్న విషయంలో పలు సంస్థలు ఒపీనియన్ పోల్ నిర్వహించి అంచనాలను ఇదివరకే వెల్లడించారు. తాజాగా ఎగ్జిట్ పోల్ ఫలితాలపై ఎలా ఉందన్న విషయంపై పలువురు ఆరా తీశారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ఎప్పటికప్పుడు ఓటింగ్ శాతం సీపీఐ(ఎం)కు పడే ఓట్ల శాతాన్ని ఆయా పోలింగ్ కేంద్రాల నుండి కార్యకర్తల నుండి తెలుసుకున్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు కులాలవారీగా ఎవరికి ఏ కులం నుండి ఓట్లు వస్తాయని అంచనాలను ఆరాధిస్తున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-వలిగొండ

భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వగ్రామం వలిగొండ మండల కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో పాటు ఓటు హక్కును శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో సోమవారం వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. ఓటుతోనే మార్పు సాధ్యమన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.



ఆకర్షణీయంగా పోలింగ్ కేంద్రాలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచే ఓటర్లు ఓట్లను వినియోగించుకున్నారు. 65వ బూత్ గాంధీనగర్‌లోని నెంబర్ 2 పాఠశాలలో ఇతర కేంద్రాల్లో బెలూన్లు,స్వాగత తోరణాలతో పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. పట్టణంలో మహిళలు, యువత ఓట్లును వినియోగించుకోవడానికి బారులు తీరారు. ఎండ తీవ్రతకు అన్ని కేంద్రాలలో ఉదయం నుంచే ఓట్లు వేయడానికి ప్రజలు ఆసక్తి చూపారు. పట్టణంలో రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్నారు. భువనగిరి పార్లమెంట్ శివసేన అభ్యర్థి పూస శ్రీనివాస్ వినూత్నంగా సైకిల్ మీద వెళ్లి ఓటు వినియోగించుకున్నారు.



ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలో జరుగుతున్న సాధారణ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సరళని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శిబిరంలో కూర్చుని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలింగ్ సరళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుస్తారని ఆశాభావాన్ని ఈ సందర్భంగా ఆయన వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న రమేష్, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పెద్దలు, తాటిపాముల శేఖర్, మాజీ సర్పంచ్ పున్న నరసింహ, దొమ్మాటి లింగారెడ్డి, పోలు వెంకటరెడ్డి, నకిరేకంటి రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓటేయడంలో నిజాయితీ ఉండాలి

- బొంబాయి నుంచి వచ్చి ఓటేసిన సంపత్

నవతెలంగాణ-రామన్నపేట



ఓటు వేసే విషయంలో నిజాయితీగా ఉండాలన్నదే తన అభిమతం అని బొంబాయి నగరం నుండి ఓటు వేయడానికి వచ్చిన గాదే సంపత్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న లోక్ సభ ఎన్నికలలో ఓటు వేయడానికి బొంబాయి నగరం నుండి సోమవారం సిరిపురం గ్రామానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకొన్నారు. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన గాదే సంపత్ కుమార్ పూజా దంపతులు గత కొన్నేళ్లుగా బొంబాయి నగరంలో ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఓటు కోసం డబ్బులు తీసుకోకుండా సొంత ఖర్చులతో గ్రామానికి వచ్చి ఓట్ల హక్కును వినియోగించుకున్నాను అన్నారు. ఓటు హక్కు ప్రదాన్యతను గుర్తించి సొంత డబ్బులతో వందల కిలోమీటర్లను ప్రయాణం చేసి వెయ్య ప్రయాసాలకు ఓర్చి ఎవరి ప్రలోబాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవడం అభినందనీయమని తద్వారా ఆదర్శంగా నిలిచినందుకు సిరిపురం నాయకులు రాపోలు నర్సింహ, గంజి రమేష్, సుక్క శ్రవణ్ కుమార్ తదితరులు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

- ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి భారీగా తడిసిన వడ్లు
- కొనుగోలులో నిర్లక్ష్యమే కారణమంటూ రైతుల ఆవేదన



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ధాన్యం కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యం వలన ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలంటూ సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు. మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో రైతులు మార్కెట్లో ధాన్యాన్ని పోసి రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు అక్కడికి చేరుకొని రైతులకు సర్దు చెప్పి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయిస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు. లారీలు నిలిచిపోవడం వల్ల తూకం వేసిన ధాన్యం మార్కెట్లో నిలిచిపోవడంతో రైస్ మిల్లర్లు లారీలలో ఉన్న ధాన్యాన్ని కాళీ చేయకపోవడంతో లారీల కొరత ఏర్పడం జరుగుతోందని తెలిపారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మార్కెట్లలో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యాన్ని మార్కెట్లో పోసి 25 నుండి 30 రోజులు కావస్తున్నా రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు మార్కెట్లో సీరియల్ కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి సీరియల్ వచ్చినప్పటికీ ధాన్యం తూకం వేయని పరిస్థితి తూకం వేస్తే బస్తాలు లారీలలో లోడింగు చేయని పరిస్థితి ఉందని తెలిపారున. వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులకు అకాల వర్షాలు పడడం వల్ల రైతులు పూర్తిగా నష్టపోతున్నారని తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలని రైతులకు ఇబ్బంది లేకుండా వెంటనే కొనుగోలు చేసినట్లయితే రైతుల సమస్యలు తలెత్తేవి కావన్నారు. అధికారులు రైతులకు నచ్చజెప్పి సమస్యలను వెంటనే



పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్ర రెడ్డి శంకరయ్య జంగయ్య లింగస్వామి కొత్త లింగస్వామి ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు



- స్వగ్రామంలో ఓటేసిన సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

సాధారణ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న ఎన్నికలలో రామన్నపేట మండలానికి చెందిన పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు. మండలంలోని మునిపంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్, బోగారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్, మండలంలోని వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ సాహితీవేత్త, పద్మశ్రీ గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, మండలంలోని ఇంద్రపాలనగరంలో ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండలంలోని సిరిపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నల్గొండ నీటిపారుదల శాఖ ఈఈ బొడ్డు సురేందర్ రావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్ అన్నారు. ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలో తన కుమారునితో కలిసి ఓటు హక్కును వినియోగించుకుని మాట్లాడారు. కొలనుపాక గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద, అన్ని పక్షాల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా వచ్చి కలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నార్మల్ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, ఎంపీపీ గంధమాల అశోక్ , మాజీ సర్పంచు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, నాయకులు గంగుల శ్రీనివాస్, మామిడాల అంజయ్య, గడ్డం సిద్ధులు,రామ్ రెడ్డి, సోమిరెడ్డి, మురళి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రశాంత వాతావరణంలో లోకసభ ఎన్నికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పార్లమెంటు ఎన్నికలు పురస్కరించుకొని ఆలేరు మండలం మరియు పట్టణంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎన్నికల అధికారులు ఎలాంటి ఆటంకాలు, పొరపాట్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఏసీపి రమేష్ కుమార్, సిఐ కొండలరావు, ఎస్ఐ వెంకట శ్రీనులు గ్రామాలలో, ఆలేరు పట్టణంలో పోలింగ్ బూత్‌లను పర్యవేక్షించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహణను ఏసీపీ రమేష్ కుమార్ పరిశీలించారు. ఉమెన్స్ ట్రైనింగ్ ఎస్సై తోట అనూష సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రత్యేక బృందం అధికారులు వెంకటేశ్వర రెడ్డి శివకుమార్ ఆలేరు, మూటకుండూరు మండలాలలో పెద్ద ఎత్తున ఎత్తున తనిఖీలు నిర్వహించారు. పోలింగ్ ఎన్నికల అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు ఆలేరు నియోజకవర్గంలో ఐదున్నర గంటల వరకు 79.30 శాతం నమోదయినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దంపతులు ఆలేరులో పట్టణంలో ఓటు వేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పోలింగ్ సెంటర్లను సందర్శించారు. కార్యకర్తలు కలిసి పోలింగ్ శాతం గురించి, పార్టీకి ఎలా పడుతున్నాయని ఆరా తీశారు. సీపీఐ(ఎం) మండల పట్టణ కార్యదర్శులు దుప్పటి వెంకటేష్ మండలంలోని గ్రామాలలో, ఎంఏ ఇక్బాల్ కర్ణంలోని పలు బూతులను పర్యవేక్షించారు. బోనగిరి సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ



కార్యకర్తలు, మండల, పట్టణ కమిటీ సభ్యులు అభిమానులు, వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకున్నారు. జహంగీర్ ఎన్నికలలో విజయం సాధించాలని కోరుతూ పలువురు పాలుచోట్ల సామూహికంగా ఒకచోట చేరి చర్చించారు. ఆలేరు పట్టణం రెడ్డిగూడెంకు చెందిన మర్రెడ్డి చెన్నారెడ్డి(98) తన ఓటు హక్కును పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్లో వీల్ చైర్ పై వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తగిన సదుపాయాలు లేవని పోలింగ్ నిర్వహణ అధికారులు, స్థానికులు వాపోయారు. పలుచోట్ల టెంట్లు లేవని, మంచినీటి సౌకర్యం కల్పించలేదని ఓటర్లు తెలిపారు. ఓటర్ల వెంట మొబైల్స్ ఫోన్లు, వాచీలు, వాటర్ బాటిల్ పోలింగ్ సిబ్బంది అధికారులు వెంట అనుమతించలేదు. ఈ పరిణామంతో పలుచోట్ల ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు.

కుటుంబ సమేతంగా ఓట్లేసిన ఎమ్మెల్యే బీర్ల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం సైదాపూరం సోమవారం, కుటుంబ సమేతంగా ఓటు హక్కును ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఓటు హక్కును వినియోగించుకున్నానని, ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజా పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, ప్రజలందరూ ఉదయం నుండి పోలింగ్ స్టేషన్స్ వద్ద ఓట్లు వేస్తున్నారని తెలిపారు. ప్రజా పాలనలో ఐదు గ్యారంటీలను అమలు చేయడంతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తున్నారని తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న డీసీసీబీ చైర్మెన్

మండల పరిధిలోని వంగపల్లిలో సోమవారం మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి



సునిత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

రామన్నపేట: మండల వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పలు గ్రామాలలో ఈవీఎంలు సాంకేతికలోపంతో మొరాయించిన టెక్నికల్ సిబ్బంది వాటిని సరిచేయడంతో యధావిధిగా కొనసాగింది. ఉదయం మందకోడిగా కొనసాగిన ఎన్నికల పోలింగ్ నమోదు క్రమంగా ఊపందుకుంది. మొదటి రెండు గంటలకు కేవలం 10.17 శాతం మాత్రమే నమోదు కాగా 11 గంటల వరకు 28,84 శాతం నమోదు కాగా, ఒంటిగంట వరకు 47,85 శాతం, మూడు గంటల వరకు. 63.35 శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 73,92 శాతం నమోదయింది. మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో అధికారులు తాత్కాలిక వైద్య శిబిరం, వీల్ చైర్లు, సీసీ కెమెరాలు, లైటింగ్ సౌకర్యాలను కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మొబైల్ టీములు, పోలీస్ పికటింగులు, భారి బందోబస్తు ఏర్పాటు చేసి తనకి సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణ చేశారు.

ఆత్మకూర్(ఎం): మండలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా ఎలాంటి అనుమానించిన సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో సోమవారం ఎన్నికలు ముగిశాయి. మండలంలో పురుషుల ఓట్లు 14,114 స్త్రీల ఓట్లు13,814 మండల వ్యాప్తంగా మొత్తం 27,928 ఓట్లు ఉండగా11,639 పురుషుల, 11,022 స్త్రీల మొత్తం 22,661 ఓట్లు పోలైనాయి, 81 శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల అధికారి రవికుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ సీఐ శ్రీనివాసులు సందర్శించి పరిశీలించారు. మండలంలో ఎలాంటి అంచనా సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ ఐ డి నాగరాజు ఎప్పటికప్పుడు మండల వ్యాప్తంగా పర్యవేక్షించారు. మండలంలోని టీరాపాక గ్రామంలోని 300 పోలింగ్ బూత్ లోని ఈవీఎం మిషిని కొద్దిసేపు మురయించింది టెక్నీషియన్ వచ్చి సమస్యను పరిష్కరించడంతో పోలింగ్ సజావుగా జరిగింది. మండలంలోని కాప్రాయపల్లి గ్రామంలో ఎన్నికల సమయం ముగిసే సమయానికి పోలింగ్ కేంద్రం వద్ద



ఆత్మకూర్(ఎం)..

ఇద్దరు ఓటర్లు ఉండగా ఈ వి ఎం మిషిని మురయించింది టెక్నీషియన్ సాయంతో ఈవీఎంలు పునర్ ప్రారంభమై ఇద్దరు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని పారుపల్లి గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ నిరంజన్ వలి ఎన్నికల సెక్టార్ అధికారులు ఎస్ మధుప్రకాష్ పి రాములు ,డి వెంకటేశం, ఎస్ జితేందర్ రెడ్డి, జె. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీ ట్రాఫిక్‌జాం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సోమవారం రాత్రి టోల్ ప్లాజా వద్ద భారీగా కార్ల కార్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో తిరు ప్రయాణంతో హైదరాబాద్‌కు వలస రావడంతో పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. ఈ ట్రాఫిక్ మంగళవారం మధ్యాహ్నం వరకు కొనసాగే అవకాశం ఉందని ట్రాఫిక్ పోలీసులు తెలుపుతున్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు ముగియడంతో మళ్లీ హైదరాబాద్‌కు కార్లు బార్లు తీరాయి

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

మంగళవారం | మే14. 2024 | www.navatelangana.com

ప్రశాంతంగా పార్లమెంటు ఎన్నికలు

- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి



నవతెలంగాణ-వలిగొండ

పార్లమెంటు ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను టేకుల సోమారం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు. గట్టిగా నిఘా ఏర్పాటు ఉందన్నారు. అతని వెంట చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, స్థానిక ఎస్సై మహేందర్ లాల్ ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన మంగలి సత్తెయ్య చనిపోగా సోమవారం కుటుంబాన్ని ప్రజాసేవ సమితి అధ్యక్షుడు మటూరి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి యాభై కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవా సమితి సభ్యులు ఉపాధ్యక్షులు దిడ్డిగా రమేష్, గౌరవ అధ్యక్షులు కొన్ని నర్సిరెడ్డి, సేవా సమితి ఆర్గనైజరు, ట్రెజరర్, మాటూరి బాలరాజు గౌడ్, సేవాసమితి జనరల్ సెక్రెటరీ పోతరాజు శేఖర్ ఉన్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న శాసనమండలి చైర్మెన్ సుఖేందర్‌రెడ్డి



ఓటు హక్కును వినియోగించుకున్న సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్, కుటుంబసభ్యులు



ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



తుంగతుర్తిలో ఓటు వినియోగించుకున్న వికలాంగుడు



చండూరులో



ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, కుటుంబసభ్యులు



సూర్యాపేటలో...



తుంగతుర్తిలో ఓటు వినియోగించుకున్న జడ్పీచైర్‌పర్సన్ దంపతులు



తుంగతుర్తిలో ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తిలో ఓటు వినియోగించుకున్న అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి



ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



ఓటు హక్కు వినియోగించుకున్న యువత



ఓటు హక్కును వినియోగించుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి కుటుంబ సభ్యులు



నార్కట్‌పల్లిలో ఓటు వినియోగించుకున్న చల్లా తేజ



నార్కట్‌పల్లిలో ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



నకిరేకల్‌లో ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



వినియోగించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణ్



ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఓటు వినియోగించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



నకిరేకల్‌లో ఓటు వినియోగించుకున్న జడ్పీచైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి



వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కుదుదుల నగేష్



వినియోగించుకున్న పద్మశ్రీ కూరెళ్ళ విఠలాచార్య



వినియోగించుకున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్



వినియోగించుకున్న సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్



వినియోగించుకున్న సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)



వినియోగించుకున్న రామన్నపేట జడ్పీటిసి లక్ష్మి జగన్‌మోహన్‌రెడ్డి



వినియోగించుకున్న అభ్యర్థి క్యామ మల్లేశ్



వినియోగించుకున్న మాజీమంత్రి మోత్కుపల్లి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మే14. 2024 | www.navatelangana.com

విద్యుద్ఘాతంతో గేదె మృతి



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ప్రమాదవశత్తు విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..మండల కేంద్రానికి చెందిన పేర్ల నాగేష్ పాడి గేదె వ్యవసాయ పొలంలో మేత మెస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ తీగలు తగిలి కరెంట్ షాక్ తో మృతి చెందింది.గేదె ఖరీదు రు.75వేలు ఉంటుందని,ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు కోరారు.

సమస్యాత్మక ప్రాంతాలను సదర్శించిన సీపీ



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న తీరును చౌటుప్పల్ మండలంలోని సమస్యాత్మక పోలింగ్ ప్రాంతాలను రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సందర్శించారు. చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట దండు మల్కాపురం తంగడపల్లి పోలింగ్ ప్రాంతాలను పోలింగ్ జరుగుతున్న సరళిని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సోమవారం సందర్శించారు.ఓటర్లు లైన్లో నిలుచున్న తీరును పోలింగ్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పనులను రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెల్మ అశోక్ రెడ్డి తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలింగ్



దేవరకొండ.....

- దేవరకొండ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్
- రేకుల గడ్డ పోలింగ్ కేంద్రంలో మొరాయించిన ఈవీఎం
- సాయంత్రం 5 గంటల వరకు 68.32 శాతం పోలింగ్

నవతెలంగాణ- దేవరకొండ

నల్లగొండ లోక్‌సభ పోలింగ్ సోమవారం దేవరకొండ నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగింది. అక్కడక్కడ చిన్నచిన్న వాదోపవాదాలు తప్ప ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు .చందంపేట మండలం రేగులగడ్డ గ్రామపం చాయతీలోని 2019 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం లు ఓటు ధ్రువీకరణలో ఆలస్యం కావడంతో ఓటు వేసేందుకు గంటల కొద్ది నిలబడవలసి వచ్చింది. ఉదయం 12 గంటలకు మరో ఈవీఎం ను అక్కడ ఏర్పాటు చేశారు. 12 వందలకు కు పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు గా నిలిచారు. పోలింగ్ సమయం సాయంత్రం 6 గంటల వరకు పొడిగించినప్పటికీ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో2,62,480 మంది ఓటర్ల లో 1,79,315 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు12.49 శాతం పోలయ్యింది. మధ్యాహ్నం 1 గంటకు40.89 శాతం పోలింగ్ నమోదయింది. సాయంత్రం 3 గంటల వరకు49.30 శాతం పోలయ్యింది. 5 గంటలకు68.32 శాతం పోలింగ్ నమోదయినట్లు అధికారులు తెలిపారు. 89,611 మంది పురుషులు, 89,700 మంది స్త్రీలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని కమలాపురం మండల ప్రాథమిక పాఠశాల 72 పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కు వినియోగి ంచుకున్నారు. శనివారం తండ్రిని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ మండలంలోని రత్యా తండాలో, సిపిఐ జాతీయ



చింతపల్లి...

సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

చింతపల్లి : సోమవారం లోక్‌సభ ఎన్నికల్లో చింతపల్లి మండలంలో అన్ని గ్రామాల్లోని యువత తన ఓటు హక్కును ఆయా గ్రామపంచాయతీల పోలింగ్ బూత్‌లలో తమ ఓటు హక్కును ఎంతో సంతోషంగా వినియో గించుకున్నారు. కురుమేడులో యువకులు ఓటు హక్కునువినియోగించుకున్నారు. వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీల్ చైర్‌తో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

చింతపల్లి మండలంలోని మొత్తం పోలింగ్ కేంద్రాలు.57. మొత్తం ఓటర్లు 43,774 ఓటర్లు ఉన్నారు. పురుషులు 21, 806 స్త్రీలు 21 966 ఉండగా 33,591 ఓట్లు పోలైనాయి. 78.60శాతం పోలైనట్లు తహసీల్దార్ పి. విజయ్ కుమార్ తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ

కొండమల్లేపల్లి : సోమవారం జరిగినటువంటి పార్లమెంటు ఎన్నికల ఓటింగ్లో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తన ఓటును స్వగ్రామం అయినటువంటి చింతకుంట్ల గ్రామంలో ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగి ంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కు కలిగినటువంటి ప్రతి ఒక్కరు కూడా సమాజం మార్పు కోసం తనకు నచ్చినటువంటి వ్యక్తికి తమ ఓటును వేసి వినియోగించుకోవాలన్నారు.

నక్కలపల్లిలో ఓటు వేసిన జెడ్పీ చైర్మెన్

నార్కట్‌పల్లి : జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి స్వగ్రామం అయినా మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా. జడ్పీహెచ్ఎస్ నందు సోమవారం ఓటు హక్కుని తన సతీమణి బండ పద్మ తో కలిసి వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న చల్ల తేజా

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల తేజా నార్కెట్ పల్లి మండలం మాద యడవల్లి పోలింగ్ బూత్ 136 లో



నార్కట్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి కోమటిరెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా

నల్లగొండటౌన్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దంపతులు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి దంపతులు జిల్లా కేంద్రంలో తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సతీమణి కోమటిరెడ్డి సబిత నల్గొండ పబ్లిక్ స్కూల్ పోలింగ్ కేంద్రంలోని 114 పోలింగ్ బూత్‌లో తమ ఓటు ను వినియోగించుకున్నారు. మంత్రితో పాటు కూతురు శ్రీనిధి రెడ్డి, అల్లుడు ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పోలింగ్ బూత్ 108 లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రజల చేతిలో ఒక ఆయుధమని.. ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుటుంబ సమెతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని నాగార్జున కాలనిలోని ఎమ్ వి ఆర్ హై స్కూల్ లో గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన సతీమణి గుత్తా అరుంధతి, తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ,కోడలు గుత్తా అఖిలరెడ్డి, స్థానిక కౌన్సిలర్ యామ కవిత దయాకర్ గార్లతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని బోయవాడ పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ దంపతులు

తిరుమలగిరి సాగర్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం,తిరుమలగిరి సాగర్ మండలం, కొంపల్లి గ్రామంలో లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో భాగంగా కొంపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 126 పోలింగ్ బూత్‌లో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి సతీమణి వీణ ,తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

న్యూజిలాండ్ నుంచి వచ్చి ఓటు వేసిన భవ్య శ్రీ

పెద్దవూర : నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన భీరెడ్డి భవ్య శ్రీ, బీరెడ్డి బాల్ రెడ్డి, గీత దంపతుల కుమార్తె. ఈమెకు ఆరు నెలల క్రితం వివాహం అయిది. భార్య భర్త ఇద్దరు న్యూజీలాండ్‌లో ఎస్ఆర్ఐ పనిచేస్తూ డిపెండర్ వుంటున్నారు. ఈ నెల 13 లోక్‌సభ ఎన్నికలు సందర్భంగా ఈ నెల 10న న్యూజిలాండ్ నుంచి 1'57,000లు ఖర్చుతో తన సొంత గ్రామానికి చేరుకొని సోమవారం రఘువీర్ గెలుపు కోసం ఓటు హక్కును వినియోగించు కున్నారు.

81.44 శాతం పోలింగ్ నమోదు

మర్రిగూడ : మండలంలోని 34 పోలింగ్ కేంద్రాలలో 81.44 శాతం పోలింగ్ శాతం నమోదు అయినట్టు తాసిల్దార్ బక్క శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.మండలంలో పురుషులు: 14967,స్త్రీలు 15322 మొత్తం: 30289 ఓటర్లు ఉండగా అందులో 12449 పురుషులు,12217 స్త్రీలు మొత్తం: 24666 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 81.44 పోలింగ్ శాతం నమోదయిందని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించబడ్డాయని ఆయన పేర్కొన్నారు.

చండూర్ : భువనగిరి పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల్లో భాగంగా ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరినారు. మునుగోడు నియోజకవర్గంలోని 317 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మునుగోడు నియోజకవర్గ లో 2,57, 557 మంది ఓటర్లు ఉండగా అందులో 1,28,233 మంది,మహిళలు 1,29,321 ఉన్నారు. 83.70 శాతం నమోదైనట్లు ఆర్డీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. చౌటుప్పల్ లో 85.72%, నారాయణపురంలో 85.28%, మునుగోడు లో 84.71శాతం, చండూరులో 81.97%, మరి గూడెంలో 81.43%, నాంపల్లిలో 81.46% గట్టుప్పల్లో 82.38 % నమోదయ్యాయి. పట్టణంతో పలు పోలింగ్ కేంద్రాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో యువకులు,



చండూర్....

వృద్ధులు, మహిళలు ఉత్సాహంగా ఓటు వేసేందుకు వచ్చినారు. సెల్ ఫోన్లు పోలింగ్ కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా పోలింగ్ సిబ్బంది తగు జాగ్రత్తలు వహించినారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మండలంలోని బోడంగి పరిధి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓటు హక్కును వినియోగించుకున్న జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం

: భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగి ంచుకున్నారు.

చిట్యాలటౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన పోలింగ్లో ఉదయం పూట ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ లో పాల్గొన్నారు. మధ్యాహ్నం మందకోడిగా సాగిన పోలింగ్ సాయంత్రం వేగంగా జరిగింది. ఈ పోలింగ్లో వికలాంగులు ,వృద్ధులు, మహిళలు నూతన ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు . నేరడ, ఉరుమడ్ల గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మోరాయించడంతో వాటిని సరిచేసి పోలింగ్‌ను కొనసాగించారు. గుండ్రంపల్లి గ్రామంలో 62 వ పోలింగ్ బూతులో గల ఈవీఎం మోరాయించడంతో గంటసేపు పోలింగ్ కు అంతరాయం కలిగింది. అనంతరం ఈవీఎం ను సరిచేసి పోలింగ్ ను కొనసాగించారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా జరిగిన పోలింగ్ లో 79.23 శాతం పోలైనట్లు చిట్యాల తహసిల్దార్ కృష్ణ తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

పార్లమెంట్ ఎన్నికల్లో చిట్యాల మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ , తోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ,మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, మాజీ సర్పంచ్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, పలువురు కౌన్సిలర్లు , మండలంలోని వెలిమినేడు గ్రామంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, నేరడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చెదురు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

సీఐ మురారికి స్వల్పగాయాలు

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో పార్లమెంటు ఎన్నికలు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది .మండలంలోని చందుపట్ల గ్రామంలో కొత్త నరేష్ వ్యక్తి ఓటు వేసి తిరిగి వెళ తుండగా అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఘర్షణపడి అతనిపై దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా నకిరేకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ బూత్ వద్ద ఓ వ్యక్తి తన భార్య ఓటు డిలీట్ అయిందని ఆందోళన చేశారు. పాఠశాల గేటుకు తాళం వేసేందుకు సదరు వ్యక్తి ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులతో స్వల్ప ఘరణకు ఆ వ్యక్తి దిగడం వల్ల సీఐ మురారికి స్వల్ప గాయాలయ్యాయి. అతనిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నకిరేకల్ లోని వాసవి కాలేజ్ పోలింగ్ భూత్ లో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, సతీమణి వేముల పుష్ప, కుమారుడు వేముల విపుల్ తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, గొర్రెల మేకల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ దంపతులు వినియోగించుకున్నారు.

78 .17 శాతం పోలింగ్ నమోదు

కట్టంగూర్ : సోమవారం లోక్‌సభ ఎన్నికలు



మిర్యాలగూడ....

మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీలలో 43 పోలింగ్ బూత్లలో పోలింగ్ నిర్వహించారు. మండలంలో మొత్తం 37,207 ఓట్లుండగా వారిలో 18,500 మంది పురుషులు 18707 మంది మహిళలు ఉన్నారు. మండల వ్యాప్తంగా 78.17% ఓట్లు పోలైనట్లు తహసిల్దార్ గుగులోతు ప్రసాద్ తెలిపారు. మొత్తం 29086 ఓట్లు పోల్ అవ్వగా వారిలో 14,874 మంది పురుషులు 14212 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు మండల కేంద్రంలోని 193 పోలింగ్ బూత్ లో ఈవీఎం కొద్దిసేపు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ ఓటు హక్కును విని యోగించుకున్నారు.

భువనగిరి : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పలువురు అభ్యర్థులు, ప్రముఖులు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ(ఎం) ప్రధాన పార్టీల అభ్యర్థులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్, క్యామ మల్లేష్, ఎండి జహంగీర్‌లు కుటుంబ సభ్యులతో కలిసి తమ గ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తన స్వంత గ్రామమైన నల్లగొండ జిల్లా శాలిగౌరారం, బాలిశెట్టిగూడెం పోలింగ్ బూత్ నెంబర్ 85 లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పసుమాముల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ 298 బూత్ నెంబర్‌లో తన ఓటు హక్కుని వినియోగి ంచుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి శేరిగూడలో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ పోలింగ్ కేంద్రంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సైదాపూర్‌లో గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆలేరు నియోజకవర్గం, ఆత్మకూరు(ఎం) మండలం, కదిరేనిగూడెం గ్రామంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి భువనగిరి మండలం వడపర్తి లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి స్వగ్రామమైన అనంతరంలో, జిట్ట బాలకృష్ణ రెడ్డి బొమ్మాయిపల్లిలో, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ స్వగ్రామమైన ముత్తిరెడ్డి గూడెంలో, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ భువనగిరి పట్టణం బహార్ పేట్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి

జిల్లాలోని రాచకొండ పరిధిలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి పరిశీలించారు. రాచకొండ పరిధిలో ప్రశాంతంగా ఓటింగ్ జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేశారు. ఒకటి రెండు చోట్ల పోలీస్ కేంద్రాల వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి ఓటర్లపై దురుసుగా వ్యవహరించారు.

రాజపేట : మండల కేంద్రంలో ప్రజా పార్టీ బలపరిచిన బహుజన్ ముక్తి పార్టీ ఎంపీ అభ్యర్థి పెంట రమేష్ కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోందని, పోలింగ్ కు పోలీస్ ఉన్నతాధికారులు ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేశారన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు సహకరిస్తున్న పోలింగ్ సిబ్బందికి, పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో సోమవారం పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల ఎన్నికల అధికారి దామోదర్ పర్యవేక్షణలో రూట్ ఆఫీసర్లు మాధవి, సాయి చైతన్య, కరుణాకర్ రెడ్డి, పూర్ణచంద్రరావు, మధుల పర్యవేక్షణలో పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు సొంత గ్రామమైన



నకిరేకల్....

పారుపల్లిలో ఓటు వేయగా, ఎంపీ అభ్యర్థి పెంట రమేష్ రాజపేటలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాజపేట మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. బాలింతలు నూతనంగా ఓటు హక్కు వచ్చినవారు వృద్ధులు, యువకులు, రైతులు, మహిళలు, విద్యావంతులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అంగన్వాడి టీచర్ల తో పోలింగ్ స్లిప్పుల పంపిణీ ఏర్పాటుతో పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసి పోలీసులు అమలు చేశారు.

చింతలపాలెం: పార్లమెంట్ ఎన్నికలు పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తాసీల్దార్ సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలింగ్ జరిగిందని ఎస్సై సైదిరెడ్డి అన్నారు. మండలంలో మొత్తం 80.11శాతం పోలింగ్ నమోదు అయిందని ఎన్నికల అధికారులు అన్నారు. ఓటును హక్కును యువకులు, మధ్యతరం, వృద్ధులు ఓటును అధిక సంఖ్యలో వినియో గించుకున్నారు. ఎట్టకేలకు ఎలాంటి ఘర్షణలు జరగకుండా మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు.

మిర్యాలగూడ: నల్గొండ పార్లమెంట్ స్థానానికి సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం 7గంటలకు పోలింగ్ ప్రారంభమవగా ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం సాయంత్రం 6గంటల వరకు ఓటింగ్ కి అవకాశం కల్పించింది. దీంతో ప్రజలు సాయంత్రం వరకు ఓటింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం 264పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సకాలంలో ఓటింగ్ ప్రారంభం అయింది. మధ్యాహ్నం 1గంట వరకు 45.40శాతం మేరకు పోలింగ్ నమోదు అయింది. మూడు గంటల వరకు 54.71 శాతం నమోదు కాగా 5 గంటలకు 70.25 శాతం, 6 గంటల వరకు 73.29 శాతం మొతంగా పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా



మిర్యాలగూడ....

ఎన్నికల ప్రక్రియ ని పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు మనోజ్ కుమార్ మాన్యక్ రావు సూర్యవంశీ, ఆర్డీఓ శ్రీనివాస్ రావు లు. పలు పోలింగ్ కేంద్రలో ఓటింగ్ తీరును తనిఖీ చేశారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయగా ఎలాంటి అవంచనీయ ఘటనలు లేకుండా నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ఓటు వినియోగించుకున్న ప్రముఖులు

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి హౌసింగ్ బోర్డు లో కుటుంబ సమేతంగా తన ఓటు నమోదు చేశారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మీనా కాలేజీలో, నల్లమోతు భాస్కర్ రావు రెడ్డి కాలనీ డౌ హిల్ పాఠశాల, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మండల పరిషత్ కార్యాలయంలో కుటుంబ సమేతంగా ఓటు వేశారు.

యువకుల అత్యుత్సాహం...కేసు నమోదు

మిర్యాలగూడ మండలం యాద్గర్‌పల్లి గ్రామానికి చెందిన కొండేటి మణి, వస్కుల మధు ఓటు వేసేటప్పుడు సెల్ ఫోన్లో వీడియోలు చిత్రీకరించారు ఆ వీడియోలను వాట్సాప్ స్టేటస్ లో మంచిగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. దీంతో రూరల్ పోలీసులు ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

80 శాతం పోలింగ్ అవుతుందని ఆశించా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 80 శాతం పోలింగ్ అవుతుందని ఆశించామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు గ్రామాలకు చేరుకోవడంలో ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆసక్తి చూపకపోవడం వల్ల పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గింది అన్నారు.

ఈవీఎం మిషన్లు వరుస ప్రకారం పెట్టలేదు

- కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ బూత్లను సందర్శించారు. అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తలను కలిసి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ పై ఆరోపణలు చేశారు. పోలింగ్ బూత్లలో ఈవియం మిషన్లు వరుస క్రమంలో పెట్టలేదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈవీఎంలు వరుస క్రమంలో పెట్టకపోవడం వల్ల ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎలక్షన్ కమిషన్ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికలు



- శాంతి భద్రతలను పరిశీలించిన అదనపు ఎస్పీ రాములు నాయక్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఉమ్మడి మండలంలోని 55 పోలింగ్ కేంద్రాలలో. ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికలు. ఈవీఎంల మొరాయింపు, తదితర సమస్యలు తలెత్తకుండా తాహశీల్దార్ శ్రీనివాస్ రావు అధ్వర్యంలో అధికారులు సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించారు.నల్గొండ అడిషనల్ ఎస్పీ బి.రాములు నాయక్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని స్థానిక ఎస్ఐ నర్సింహ్మలు,సిబ్బంతో కలిసి పరిశీలించి,ఎన్నికల సరళని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్,బీఆర్ఎస్ పార్టీ నల్గొండ లోక్ సభ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి వేరువేరుగా.పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని తమ నాయకులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు. ఓటింగ్ శాతాన్ని పెంచే ప్రయత్నాలు ఎన్ని చేపట్టినప్పటికీ ఓటింగ్ సరళి మందకోడిగానే సాగింది.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్నకే మా మద్దతు

- రాష్ట్ర చరిత్రలోనే ఆస్తులను ప్రభుత్వానికి రాసి ఇచ్చిన ఘనత ఆయనదే
- నామినేషన్ల విత్ డ్రా అనంతరం స్వతంత్ర అభ్యర్థులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆరుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు సోమవారం విత్ డ్రా చేసుకొని వరంగల్, ఖమ్మం, నల్గొండ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. నామినేషన్ విత్‌డ్రా అనంతరం కలెక్టరేట్ వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగుల తరపున మాట్లాడే గొంతుకలు తక్కువైన సందర్భంలో వారి గొంతుకగా తెరమీదకు వచ్చిన తీన్మార్ మల్లన్న ను గెలిపించి చట్టసభలకు పంపించడం ద్వారా ప్రజలకి మంచి జరుగుతుందని భావించి తామంతా నామినేషన్లను విత్ డ్రా చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాకుండా రాష్ట్ర చరిత్రలోనే తన ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ లో ఉన్న నాలుగు లక్షల యాభై వేల మంది ఓటర్లు అత్యధిక మెజార్టీతో మల్లన్నను గెలిపించి చట్టసభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేకల సైదులు, జన్ను భరత్, నరేందర్ సోమగాని, రత్నం ప్రవీణ్, గంగిరెడ్డి కోటిరెడ్డి, బండారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలో చేతి గుర్తుపై సిరా గుర్తు పెట్టి ప్రచారం

- గొడవల మధ్య కొద్దిసేపు పోలింగ్ నిలిపివేత
- రీపోలింగ్ చేయాలంటూ బీజేపీ ఏజెంట్ ఫిర్యాదు

నవతెలంగాణ-రాజపేట

మండలం సింగారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కొద్దిసేపు నిలిచిపోయింది. సోమవారం సింగారం గ్రామంలోని 86వ బూత్‌లో ఈవీఎంలోని చేతి గుర్తుపై సిరా గుర్తు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బయటకు వచ్చి సిరా గుర్తు ఉన్న చోట ఓటు వేయాలంటూ ప్రచారం జరగడంతో ఈ విషయాన్ని పసిగట్టిన బీజేపీ కార్యకర్తలు 86వ బూతులో ఉన్న ఏజెంట్ కరుణాకర్‌కు సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని పోలింగ్ బూత్‌లోని ఆఫీసర్‌కు తెలియజేయగా అట్టి విషయం నిజమని తేలడంతో కొద్దిసేపు ఉద్రిక్త నెలకొని గొడవకు దారితీసింది. దీంతో పోలింగ్ నిలిపివేసి తర్వాత ప్రారంభించారు. కాగా రీపోలింగ్ జరపాలని ఏజెంట్ కరుణాకర్ లిఖితపూర్వకంగా అధికారికి ఫిర్యాదు చేశారు పలువురు అధికారులు కూడా సింగారం గ్రామాన్ని సందర్శించి విషయాన్ని పరిశీలించారు.

మొరాయించిన ఈవీఎంలు

- గంటల తరబడి వేచి ఉన్న ఓటర్లు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలో పలు గ్రామాల్లో పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలలో సాంకేతికలోపం తలెత్తడంతో గంటల తరబడి మొరాయించాయి. దీంతో ఓటర్లు గంటల తరబడి వేచి చూస్తూ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు ఈవీఎంలో తలెత్తిన సాంకేతిక లోపాన్ని సరిచేసి పోలింగ్‌ను కొనసాగించారు. మండల కేంద్రంలోని 32వ పోలింగ్ కేంద్రంలో 40 నిమిషాలు ఈవీఎంలు మొరాయించాయి. మండలంలోని వెల్లంకి గ్రామంలో తొమ్మిదవ పోలింగ్ బూత్ ఈవీఎంలో సాంకేతిక లోపం తలెత్తడంతో గంటల తరబడి ఓటర్లు బారులు తీరి అనంతరం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని ఎన్నారం గ్రామంలో 54, 55 పోలింగ్ బూత్‌లలో అరగంట పాటు ఈవీఎంలు మొరాయించాయి.